# ఇంట్లో దొంగతనం - ఆస్తి పత్రాలు, బంగారు ఆభరణాలు అపహరణ

## రాప్తాడు మండలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన జవాన్ వైఫ్ హరిత








**జనసముద్రం న్యూస్ , జూన్ 15, 2025:**
**అనంతపురం జిల్లా,రాప్తాడు మండలం:**

అనంతపురం జిల్లా రాప్తాడు మండలం, ప్రసన్నయ్య పల్లి గ్రామానికి చెందిన ఓ గృహిణి ఇంట్లో దొంగతన ఘటన కలకలం రేపింది. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి:

రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ (సున్నపు హరిత) తన పిల్లలతో పాటు అత్తగారు సరోజమ్మతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె భర్త ఎస్.అనిల్ ప్రస్తుతం హైదరాబాదులో సి ఆర్ పి ఎఫ్ (ఎన్ ఎస్ జి) కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు.

జూన్ 13, 2025 న ఆమె అత్త అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.

అదే రాత్రి గృహిణి(సున్నపు హరిత) తన ముగ్గురు పిల్లలతో ఇంటి హాల్లో నిద్రించింది.

జూన్ 14 ఉదయం లేచి చూసే సరికి ఇంటి వెనుక భాగంలోని కిచెన్ తలుపులు తెరవబడి ఉండి,

బీరువా తలుపులు బలవంతంగా తెరిచి ఉన్నట్లు గుర్తించారు. అందులోని చీరలు అస్తవ్యస్తంగా పడుండగా, బీరువాలో ఉంచిన సుమారు 1 తులం బంగారు చైన్, 3 తులాల రెండు పొరల బంగారు చైన్, అలాగే బాధితురాలికి(సున్నపు హరిత) సంబంధించిన విద్యా ధ్రువపత్రాలు, ఇంటి పత్రాలు, భూ పత్రాలు కలిగి ఉన్న ఫైలు కనిపించకుండా పోయింది.

సంఘటనపై వెంటనే విధులు నిర్వహిస్తున్న జవన్ అనిల్ కు మరియు ఆసుపత్రిలో ఉన్న అత్తగారికి సమాచారం ఇచ్చిన ఆమె, అనంతరం రాప్తాడు మండలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఈ దొంగతనంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.